ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 29 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 52
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### విదేశీ మారకం నిల్వల్లో పతనం

భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. జూన్ 20తో ముగిసిన వారంలో 1.02 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం నమోదైన 698.95 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఈ తగ్గుదల విదేశీ కరెన్సీ ఆస్తుల (ఎఫ్‌సిఎ), బంగారం నిల్వలలో మార్పుల కారణంగా చోటు చేసుకుందని ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు 0.89 బిలియన్లు తగ్గి 618.22 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో స్వల్ప హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# భారత్‌కే ఫ్యూచర్



- ప్రపంచమంతా మెచ్చేలా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం
- గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రపంచశ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నాం
- ఇందుకోసం 100 ఏళ్ల అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నాం
- రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధికి కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజన
- డిసెంబర్ 9లోగా విజన్ డాక్యుమెంట్

సూర్య చందానగర్

హైదరాబాద్‌ను ప్రపంచశ్రేణి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని.. ప్రపంచమంతా మెచ్చేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర సమ్మిళిత, సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9లోగా విడుదల చేస్తామని వెల్లడించారు. గచ్చిబౌలిలో కొండాపూర్ నుంచి ఔటర్ రింగురోడ్డు వరకు రూ. 182.72 కోట్ల వ్యయంతో, ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్దన్‌రెడ్డి ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి - మిగతా2లో




ఆఖరి వ్యక్తికి సైతం
## సంక్షేమ పథకాలు

- అదే మా సంకల్పం: ప్రధాని నరేంద్ర మోదీ
- విద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు ప్రారంభం
- మోదీకి 'ధర్మ చక్రవర్తి' బిరుదు ప్రదానం చేసిన నిర్వాహకులు

సూర్య న్యూఢిల్లీ

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికత, సజీవ సంస్కృతి మన సొంతమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎందరో యోగులు, గురువులు, ఆచార్యులు, సాధువులు అందించిన మన ఆలోచనలు, ఆశయాలు, తాత్వికత శాశ్వతమని, అందుకే భరతజాతి వేలాది సంవత్సరాలుగా సజీవంగా మనగలుగుతోందని వివరించారు. ప్రఖ్యాత జైన ఆధ్యాత్మిక గురువు ఆచార్య శ్రీవిద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు, ఏడాదిపాటు జరిగే శతాబ్ది ఉత్సవాలు శనివారం ఢిల్లీలో ప్రారంభమయ్యాయి. కేంద్ర సాంస్కృతిక శాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర సాంస్కృతిక, - మిగతా2లో



### అంబేద్కర్ ఆశయం ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం

- ఆయన దార్శనికతకు అనుగుణంగానే ఆర్టికల్ 370 రద్దును సమర్థించాం
- దేశ ఐక్యతకు ఏకైక రాజ్యాంగం అనే అంబేద్కర్ దార్శనికత నుంచి సుప్రీంకోర్టు స్ఫూర్తి పొందింది,
- ఎన్ని సవాళ్లు ఎదురైనా ఐక్య భారత్
- సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వెల్లడి



### డీపీఆర్‌లో స్పష్టత లేదు

- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పైకేంద్రం అభిప్రాయం
- పలు కీలక ప్రశ్నలు లేవనెత్తిన కేంద్ర గృహనిర్మాణ శాఖ
- వాటిపై స్పష్టత వచ్చేవరకు ముందుకెళ్లకూడదని నిర్ణయం
- రూ.24,269 కోట్లతో 76.4 కి.మీ. రెండో దశ ప్రాజెక్ట్
- డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వం

## స్థానిక రిజర్వేషన్లు ఎలా!



- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో ఇవ్వొచ్చా?
- చట్టం లేకుండా ఉత్తర్వులు సాధ్యమేనా?
- అడ్వొకేట్ జనరల్‌తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు
- రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న
- సుప్రీంకోర్టు తీర్పు పైనా సమాలోచనలు
- రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే చాన్స్
- తొలుత ఏ ఎన్నికలనే దానిపైనా స్పష్టత

సూర్య హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. 42 శాతానికి పెంచుతూ జీవో ఇవ్వాలంటే చట్టపరంగా సాధ్యమేనా? లేక ప్రస్తుతమున్న రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలా? అనే దానిపై సలహా ఇవ్వాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరింది. జీవో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నా.. దానికి చట్టపరమైన ప్రాతిపదిక లేదన్న అంశం తాజాగా తెరపైకి వచ్చింది. ఇప్పుడున్న చట్టం ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు సుమారు 23 శాతమే రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపారు. కానీ, అవి చట్టరూపం దాల్చలేదు. దీంతో చట్టం కాకుండానే రిజర్వేషన్లను పెంచుతూ కార్యనిర్వాహక ఉత్తర్వులు ఇవ్వొచ్చా.. అనే అంశం తెరపైకి - మిగతా2లో

### రాష్ట్ర ఈవీ రంగానికి ఆర్ఈఈల కొరత

- అరుదైన భూగర్భ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలతో తీవ్ర ప్రభావం
- ప్రపంచంలోకెల్లా 80 శాతానికిపైగాఆర్ఈఈల వెలికితీత, ఎగుమతులుచైనా నుంచే..
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం







### బీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?

- ప్రధాని మోదీ విదేశీ పర్యటన ముగిసిన తర్వాత ప్రకటించే అవకాశం
- రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్షుల ఎన్నికపై కొనసాగుతున్న కసరత్తు

## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



సూర్య హైదరాబాద్

సింగరేణి కార్మికులు, ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రామగుండం-1 బొగ్గు గని ఏరియాలో సపోర్టుమెన్‌గా పనిచేస్తున్న పెంద్రి రంజిత్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు ఎస్‌బీఐలో వేతన ఖాతా ఉంది. సింగరేణి కార్మికుల వేతన ఖాతాలకు ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నారు. దాంతో ఆయన భార్య లతకు రూ.1.20 కోట్ల బీమా పరిహారం సొమ్ము చెక్కును శనివారం ప్రజాభవన్‌లో భట్టి అందజేశారు. కార్యక్రమంలో నవీన్‌మిత్తల్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ చేపడుతున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 500 మెగావాట్ల - మిగతా2లో



## కొండా లేఖ కలకలం

- క్రమశిక్షణ కమిటీకి ఆరు పేజీల లేఖ ఇచ్చిన మురళి
- మంత్రి పొంగులేటి తమపై కక్షగట్టారని లేఖలో ప్రస్తావన!
- మంత్రి సీతక్కతో విభేదాలు కడియం శ్రీహరి సృష్టిస్తున్నవే
- మా నియోజకవర్గంలో రాజేందర్‌రెడ్డి జోక్యం

# స్థానిక రిజర్వేషన్లు ఎలా!

-మొదటిపేజీ తరువాయి

వచ్చింది. దీనిపైనా ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ అభిప్రాయం కోరింది. రెండు, మూడు రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. ఆ వెంటనే రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికలకు వెళ్లనుంది. రిజర్వేషన్ల వ్యవహారం కొలిక్కి వచ్చాక.. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలా? సర్పంచ్ ఎన్నికలా? అనే అంశంపైనా సర్కారు నిర్ణయం తీసుకోనుంది.

**నిర్ణయం తేలితే.. వారంలో రిజర్వేషన్ల ఖరారు**

సుప్రీంకోర్టు తీర్పు, ప్రత్యేక జీవో విడుదల అంశాలపై ప్రభుత్వం న్యాయ నిపుణులతోనూ చర్చిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రత్యేక జీవో ఇచ్చినా.. అది చెల్లుబాటయ్యేది అనుమానమేనని అంటున్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును అధిగమించి ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడానికి నిబంధనలు ఒప్పుకోవని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రత్యేక జీవో ఇవ్వాలంటే రాష్ట్రపతి ఆదేశమైనా ఉండాలి, లేదా రిజర్వేషన్ల పెంపునకు రాష్ట్రాలకు అవకాశమైనా ఉండాలని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండూ లేనందున ప్రత్యేక జీవో ఇవ్వడానికి కూడా ఆస్కారం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం భావిస్తున్న 42 శాతం ప్రకారం ముందుకెళ్లాలా? డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు ప్రకారం వెళ్లాలా? లేదంటే ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరపాలా? అని అధికారులు ఆలోచిస్తున్నారు. అయితే డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చ జరిగినప్పటికీ.. ఇంకా ఆ నివేదిక పంచాయతీరాజ్ శాఖకు చేరలేదు. నివేదిక అందాక ప్రభుత్వం సూచించిన మేరకు రిజర్వేషన్లను వారం పది రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంటుందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

**తొలుత ఏ ఎన్నికలు?**

రిజర్వేషన్లను తేల్చాక తొలుత ఏ ఎన్నికలు నిర్వహిస్తారన్న చర్చ జరుగుతుండడంతో.. ప్రభుత్వం కూడా దీనిపై ఆలోచన చేస్తోంది. వాస్తవానికి ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన తరువాత సర్పంచ్ ఎన్నికలు జరిపేవారు. అది కాంగ్రెస్ ఆనవాయితీ. ఇటీవల ఓ మంత్రి కూడా తన నియోజకవర్గ నేతలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని సమాయత్తం కావాలని సూచించారు. దీంతో రాష్ట్రంలో తొలుత ఈ ఎన్నికలే జరుగుతాయన్న ప్రచారం జరుగుతోంది. మరోవైపు ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి, కేంద్రానికి వివరాలు సమర్పిస్తే పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను కొంతమేరైనా రాబట్టుకునే అవకాశం ఉంటుందనే చర్చ కూడా జరుగుతోంది.

**రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకి ఇదే!**

అన్ని సామాజిక వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పే బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపునకు ఆటంకంగా మారింది. ఒకవేళ రిజర్వేషన్లను పెంచాలంటే రాజ్యాంగంలో సవరణలు చేయాలి. తర్వాత వాటిని షెడ్యూల్ 9లో చేర్చాలి. అప్పుడే బీసీలకు 42 శాతంతోపాటు రాజ్యాంగం ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలుకు అవకాశం ఉంటుంది. ఈ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే, పార్లమెంటు ఆమోదం పొందాలంటే రిజర్వేషన్లపై గతంలో సుప్రీంకోర్టు తీర్పులు వెలువరించిన సమయంలో సూచించిన పలు నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వాటి ప్రకారం.. బీసీలకు కచ్చితంగా ఎక్కువ రిజర్వేషన్ అమలు చేయాలనే వివరాలను పార్లమెంటుకు నివేదించాలి. అందుకోసమే ప్రభుత్వం కులసర్వే నిర్వహించింది. దాంతోపాటు బీసీ రిజర్వేషన్ల గుర్తింపునకు డెడికేటె డ్ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ రిపోర్టు ప్రకారమే బీసీలకు రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో బిల్లు పెట్టి తీర్మానించింది. బిల్లులు కేంద్రానికి వెళ్లి నెలలు గడుస్తున్నా స్పందన లేదు.

# డీపీఆర్‌లో స్పష్టత లేదు

న్యూఢిల్లీ

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండో దశలోని కొన్ని కీలక అంశాలపై తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడినందునే ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చాలా అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని, ఇవి లేకుండా ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నాయి. ముఖ్యంగా ఎల్ అండ్ టీ సంస్థ నెట్‌వర్క్‌పై ఉమ్మడి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవై) ట్రైన్లు నడిపే ఏర్పాట్లు ఎలా ఉంటాయి? ఎల్ అండ్ టీ నెట్‌వర్క్‌పై నడిస్తే విద్యుత్తు టారిఫ్, రవాణా చార్జీలు ఎంత ఉంటాయి? అనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రం క్లారిటీ కోరుతు న్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చిన తర్వాత అనుమతులు ఇవ్వటంపై ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే మెట్రో ఫేజ్%-%2 డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఆర్ఎల్) కేంద్రానికి సమర్పించింది. అయితే, పుణే మెట్రోకు అనుమతిచ్చిన కేంద్రం.. హైదరాబాద్ మెట్రోపై మాత్రం నోరు మెదపలేదు. డీపీఆర్‌లో స్పష్టత లేకుండా ప్రాజెక్ట్ ప్రారంభమయ్యే అవకాశం లేదని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ప్రభుత్వానికి తేల్చి చెప్పింది.



**కేంద్రం లేవదీసిన కొన్ని ప్రశ్నలు..**

‘ మొత్తం 76.4 కి.మీ. నిడివితో 5 కారిడార్లతో రూ.2,269 కోట్ల ఖర్చుతో హైదరాబాద్ మెట్రో ఫేజ్%-%2ను నిర్మించేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది. కొత్త లైన్లు, ఇప్పటికే ఉన్న లైన్లపై రైళ్లను సమన్వయంతో నడుపుతామని డీపీఆర్‌లో ప్రస్తావించారు. అయితే, ఎల్ అండ్ టీ నెట్‌వర్క్‌పై ఉమ్మడి ఎస్‌పీవై ట్రైన్లు నడిపే ఏర్పాట్లు ఎలా ఉంటాయన్నది స్పష్టంగా పేర్కొనలేదు.

‘ 50:50 ఎస్‌పీవై ట్రైన్లు ఎల్‌అండ్‌టీ నెట్ వర్క్‌పై నడిస్తే విద్యుత్తు టారిఫ్, రవాణా చార్జీలు ఎంత ఉంటాయనేది స్పష్టంగా తెలియాలి. ఇలాంటి సేవల వల్ల ఎల్ అండ్ టీకి పరోక్షంగా లాభం కలుగుతోంది. కానీ, ఎస్‌పీవై మాత్రం ఆ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది.

‘ ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో కారిడార్లపై మూడు కార్ ట్రైన్లు నడుస్తున్నాయి. రోజుకు సుమారు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ట్రైన్లు చాలక కిక్కిరిసిపోతున్నాయి. ఎల్ అండ్ టీ సంస్థ అదనపు బోగీలు, ట్రైన్లను అందుబాటులోకి తేవాల్సి ఉంది. కానీ, డీపీఆర్‌లో దీనిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఈ విషయంపై ఎల్ అండ్ టీతో చర్చించిందా? అనే విషయంలోనూ స్పష్టత లేదు.

‘ జూన్ 3వ తేదీ తర్వాత మంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఎల్ అండ్ టీ మెట్రో రైలు ఎండీ పాల్గొన్నారు. ఖర్చు పంచుకోవడం, ఆపరేషనల్ అంశాలపై ఇంకా అంగీకారం లేదు. ఫేజ్%-%2 అమలయ్యాక ప్రభుత్వ సంస్థతో లాభాలు పంచుకోలేం అని ఆయన స్పష్టంగా తెలిపారు అని కేంద్రం పేర్కొంది.

## ‘సింగరేణి’ ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పవన, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్(పీఎస్‌పీ)ల పనుల్లో వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి అధికారులను ఆదేశించారు. శనివారం ప్రజాభవన్‌లో విద్యుత్ ప్లాంట్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... “రిజర్వాయర్లలో ఏర్పాటు చేయనున్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లకు అనుమతుల కోసం నీటిపారుదల శాఖకు లేఖలు రాయాలి. ఐదు జిల్లాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డీపీఆర్‌లను జులై నెలాఖరుకల్లా సిద్ధం చేయాలి. మేడిపల్లిలో 500 మెగావాట్ల పీఎస్‌పీ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టండి. రాజస్థాన్ విద్యుత్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలి” అని ఆదేశించారు. తెలంగాణలో సింగరేణి నిర్మించాల్సిన 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటుపైనా చర్చించారు.

## రాష్ట్ర ఈవీ రంగానికి ఆర్ఈఈల కొరత




హైదరాబాద్

ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలకమైన అరుదైన భూగర్భ ఖనిజాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఆర్ఈఈ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో తెలంగాణలో సంబంధిత రంగాలకు చెందిన పరిశ్రమల్లో ఆందోళన నెలకొంది. ఎలక్ట్రానిక్స్, ఈవీల ఉత్పత్తికి అవసరమైన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్లు, ముడిపదార్థాలు, రసాయనాలను ఎక్కువగా చైనా నుంచే తెలంగాణ దిగుమతి చేసుకుంటోంది. అయితే అమెరికాతో ట్రేడ్ వార్‌లో భాగంగా ఆర్ఈఈల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. ఏప్రిల్ 4న మొదలైన నిషేధం మరింతకాలంపాటు కొనసాగితే తెలంగాణలో తయారీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఆర్ఈఈలు లభ్యమయ్యే ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రణాళికలు, వ్యూహాలు లేకపోవడంతో సమస్య తీవ్రమయ్యే సూచన కనిపిస్తోంది. మరోవైపు ఆర్ఈఈల ఉత్పత్తి పెంచేందుకు రూ. 5 వేల కోట్లతో కేంద్రం ప్రకటించిన దీర్ఘకాలిక పథకంతో తక్షణ ఉపశమనం లభించే అవకాశం కనిపించకపోవడంతో ఈవీ, ఎలక్ట్రానిక్స్ తయారీ పరిశ్రమలు ఆందోళన చెందుతున్నాయి.

**ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం**

ఎలక్ట్రానిక్ వాహనాలు, స్మార్ట్‌ఫోన్‌లతోపాటు విండ్ టర్బైన్లకు అవసరమయ్యే శాశ్వత మ్యాగ్నెట్ల తయారీలో నియోడిమియం, డిస్ప్రోసియం, టెర్బియం వంటి అరుదుగా లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అత్యంత కీలకం. ప్రపంచంలోకెల్లా ఈ ఆర్ఈఈల వెలికితీత, శుద్ధి, ఎగుమతుల్లో 80 శాతం మార్కెట్‌ను చైనా నియంత్రిస్తోంది. గతేడాది చైనా నుంచి భారత్ 2,270 టన్నుల ఆర్ఈఈలను దిగుమతి చేసుకుంది. చైనా విధించిన ఆంక్షల మూలంగా ఆర్ఈఈల లభ్యత, ధరల పెరుగుదల వంటి సమస్యలను తెలంగాణ పరిశ్రమలు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, ఈవీ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్యతను ఇస్తుండగా అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొనడం వల్ల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్ర అవసరాల మేరకు దిగుమతులు లేకపోవడంతోపాటు ఉత్పాదనలో ఆలస్యం వల్ల నష్టాలు పెరిగి ఉద్యోగ కల్పనపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని అంటున్నాయి. దీర్ఘకాలంపాటు ఇదే పరిస్థితి కొనసాగితే అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ పడలేమనే భయం పరిశ్రమ వర్గాల్లో నెలకొంది.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఫలితమిచ్చేనా?**

ఈ ఏడాది చివరి నాటికి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులను 3 బిలియన్ డాలర్లకు చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. మరోవైపు 2030 నాటికి ప్రజారవాణా రంగంలో వంద శాతం ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రవేశపెట్టే దిశగా అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన రంగం ద్వారా 2030 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల నుంచి ఆర్ఈఈల దిగుమతి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల వినతిపత్రం ఇచ్చారు.

# భారత్‌కే ఫ్యూచర్



-మొదటిపేజీ తరువాయి

రీజనల్ రింగ్‌రోడ్డు వరకు సెమీ%-%అర్బన్‌గా, రీజనల్ రింగ్‌రోడ్డు అవతలి భాగాన్ని గ్రామీణ ప్రాంతంగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు.

ముఖ్యంగా ఓఆర్ఆర్ ఆవలి వైపున 30 వేల ఎకరాల్లో ప్రపంచశ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించామని.. అందులో క్రీడలు, ఏఐ, ఐటీ, కాలుష్యరహిత ఫార్మా రంగాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు వివరించారు. వచ్చే వందేళ్లలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నామన్నారు.

**హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దేలా..**

‘వాయు కాలుష్యంతో ఢిల్లీ, విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో బెంగళూరు, వరదలతో చెన్నై నగరాలు అతలాకుతలమవుతున్న పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. నగరంలో కాలుష్యాన్ని నివారించాలన్న లక్ష్యంతోనే విద్యుత్ వాహనాలపై రిజిస్ట్రేషన్ పన్నులను పూర్తిగా రద్దు చేశాం. జంట నగరాల్లో తిరుగుతున్న 3 వేల ఆర్టీసీ బస్సులను ఓఆర్ఆర్ బయటి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో వచ్చే ఏడాదిలోగా 3 వేల విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తెస్తున్నాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**మోదీ, కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం ఇచ్చారు, తెచ్చారు?**

రాష్ట్రానికి ప్రధాని మోదీ ఇచ్చింది, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెచ్చింది ఏముందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీకి యమునా ఫ్రంట్, గుజరాత్‌కు నర్మదా రివర్ ఫ్రంట్ ఇచ్చారని.. తెలంగాణకు మూసీ రివర్ ఫ్రంట్ మాత్రం ఎందుకివ్వరని నిలదీశారు. చెన్నై, బెంగళూరు, ఏపీకి మెట్రో ఇచ్చారని.. కానీ హైదరాబాద్ మెట్రో రెండో దశకు మాత్రం మొండిచేయి చూపారని మండిపడ్డారు. తెలంగాణపై ఈ వివక్ష ఎందుకని ప్రశ్నించారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించే కార్యక్రమం చేపడితే దీన్ని కొందరు రాజకీయం చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని రేవంత్ విమర్శించారు. 2028 వరకు రాజకీయాలు వద్దని.. వచ్చే మూడేళ్లపాటు రాష్ట్రాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల ‘ఎన్ కన్వెన్షన్’ కూల్చివేత అనంతరం సినీనటుడు నాగార్జున అభివృద్ధిలో భాగస్వామినవుతానని ముందుకొచ్చారని సీఎం గుర్తుచేశారు. రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి చెరువును అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని చెప్పారన్నారు.

**1992లోనే ఐటీ రంగానికి పునాది**

హైదరాబాద్‌లో 1992లోనే హైటెక్ సిటీకి రాజీవ్‌గాంధీ టెక్నాలజీ పేరిట పునాది పడిందని.. అందుకోసం దివంగత పీజేఆర్ నాయకత్వంలో అప్పటి సీఎం నెదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ఆ తర్వాత కాలంలో హైటెక్ సిటీ, సైబరాబాద్ సిటీ అభివృద్ధి చెందాయన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ వేసిన పునాదులే కారణమన్నారు. పేదల సమస్యలు తీరుస్తూ జంట నగరాల అభివృద్ధికి దివంగత పీజేఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. పీజేఆర్ పేరును ఫ్లైఓవర్‌కు పెట్టుకోవడం సముచితమన్నారు. తగిన స్థలం గుర్తిస్తే పీజేఆర్ విగ్రహాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**నాడు భయం.. నేడు కళకళ**

గచ్చిబౌలి, శేరిలింగంపల్లి ప్రాంతంలో ఒకప్పుడు సాయంత్రం 6 దాటితే జనసంచారం లేక అక్కడ నివసించే వారు భయపడే పరిస్థితి ఉండేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోయిందని.. గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి ఫార్చ్యూన్ 500 కంపెనీలతో కళకళలాడుతోందని చెప్పారు. దీనివల్ల లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ చెప్పారు. అక్కడి భూముల అభివృద్ధికి ఏర్పడిన ఆటంకాలు తాత్కాలికమేనని వ్యాఖ్యానించారు. కొత్త కంపెనీల ఏర్పాటుతో లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. మరింత మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే రూ. 2.8 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను తమ ప్రభుత్వం సాధించిందని సీఎం రేవంత్ గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు, పీజేఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయం 'ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం'

నాగపూర్

దేశాన్ని ఐక్యంగా ఉంచాలంటే ఒక్కటే రాజ్యాంగం అమల్లో ఉండాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ నిర్దేశించారని, ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రాజ్యాంగం అనే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ చెప్పారు. ఆయన ఆశయం ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం అని స్పష్టంచేశారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో శనివారం 'రాజ్యాంగ ప్రవేశిక ఉద్యానవనాన్ని' జస్టిస్ గవాయ్ ప్రారంభించారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ఐక్యతకు ఏకైక రాజ్యాంగం అనే అంబేడ్కర్ దార్శనికత నుంచి సుప్రీంకోర్టు స్ఫూర్తి పొందిందని, అందుకే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిందని తెలిపారు.

ఈ ఆర్టికల్ రద్దును సమర్థించిన ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ సైతం ఉన్న సంగతి తెలిసిందే. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లు తమ ముందుకు వచ్చినప్పుడు అంబేడ్కర్ మాటలు గుర్తుచేసుకున్నానని జస్టిస్ గవాయ్ చెప్పారు. దేశానికి ఒక్కటే రాజ్యాంగం ఉండాలన్న అంబేడ్కర్ బాటను అనుసరిస్తూ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

**ఎన్ని సవాళ్లు ఎదురైనా ఐక్య భారత్**

రాజ్యాంగంలో సమాఖ్య లక్షణాలు అధికంగా ఉన్నట్లు అంబేడ్కర్‌పై అప్పట్లో విమర్శలు వచ్చాయని జస్టిస్ గవాయ్ గుర్తుచేశారు. యుద్ధాలు జరిగితే దేశం ఐక్యంగా ఉండలేదని, ముక్కలవుతుందని చాలామంది అనుమానించారని చెప్పారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడంతోపాటు అన్ని రకాల సవాళ్లు సమర్థంగా ఎదుర్కోగల సత్తా రాజ్యాంగానికి ఉందని అంబేడ్కర్




బదులిచ్చారని పేర్కొన్నారు.

పొరుగుదేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకలో ఏం జరుగుతోందో చూడాలని, ఎన్ని సవాళ్లు ఎదురైనా మన దేశం మాత్రం దృఢంగా, ఐక్యంగానే ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సైతం ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే గొప్ప బహుమతులను రాజ్యాంగం రూపంలో అంబేడ్కర్ మనకు అందించారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలోని నాలుగు మూలస్తంభాలైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా రంగాల బాధ్యతలు, హక్కులను రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిందని వెల్లడించారు.

**కొలీజియంపై పదవీ విరమణ తర్వాత మాట్లాడుతా..**

ముంబై: న్యాయమూర్తులకు పదోన్నతులు, నియామకాలు, కొలీజియం తీసుకుంటున్న నిర్ణయాలపై పదవీ విరమణ (ఈ ఏడాది నవంబర్ 24) చేసిన తర్వాత వివరంగా మాట్లాడతానని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ చెప్పారు. ఇప్పుడు తనకున్న పరిమితుల దృష్ట్యా ఆయా అంశాలపై ఎక్కువగా స్పందించలేనని పేర్కొన్నారు. మనం కోరుకున్నట్లుగా ఏదీ జరగదని న్యాయమూర్తులు, న్యాయవాద వర్గాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో అడ్వొకేట్స్ అసోసియేషన్ ఆఫ్ బాంబే హైకోర్టు బెంచ్ ఆధ్వర్యంలో జస్టిస్ గవాయ్‌ని తాజాగా సన్మానించారు. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన జస్టిస్ సంజయ్ వి.గంగాపూర్‌వాలాకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసే అవకాశం దక్కలేదని అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ వి.గంగాపూర్‌వాలాను ఉద్దేశిస్తూ.. "సంజయ్ భాయ్.. సుప్రీంకోర్టుకు రాకపోవడం వల్ల మీరు నష్టపోయింది ఏమీ లేదు. సుప్రీంకోర్టే నష్టపోయింది. ఇంతకంటే ఎక్కువ చెప్పలేను" అని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకానికి ఉద్దేశించిన కొలీజియంలో సభ్యుడిగా చేరినప్పటి నుంచి ప్రతిభకే పట్టం కట్టేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. ప్రతిభ ఆధారంగా న్యాయమూర్తులను నియమించడానికి తపన పడుతున్నానని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా హైకోర్టుల్లో ఉన్న ఉత్తమమైన ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులుగా రావాలన్నదే తన ఉద్దేశమని, అందుకోసం కొలీజియంలోని సహచర సభ్యులను ఒప్పిస్తుంటానని అన్నారు.

జడ్జీల నియామకం కోసం పేర్లను ఒకసారి షార్ట్‌లిస్టు చేసే సమయంలో వారి కులం, మతం, ప్రాంతం చూసే అలవాటు లేదని చెప్పారు. వారికి అర్హత ఉందా? లేదా? వారికి చట్టాలు తెలుసా? లేదా? అనేది మాత్రమే చూస్తామని స్పష్టంచేశారు. జస్టిస్ ఏఎస్ చందూర్కర్ ఇటీవల బాంబే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చారని, ఆయన తన పాత మిత్రుడేనని, గతంలో కలిసి పని చేశామని జస్టిస్ గవాయ్ వెల్లడించారు. ఆయనకు పదోన్నతి కల్పించే విషయంలో ఆ స్నేహాన్ని పక్కనపెట్టి, అర్హతలు మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని స్పష్టంచేశారు.

# కొండా లేఖ కలకలం

హైదరాబాద్

వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్న లేఖ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమ య్యారు. కమిటీ చైర్మన్ మల్లురవి, సభ్యులు శ్యాంమోహన్, జి.వి.రామకృష్ణ, కమలాకర్‌రావులతో గంటన్నరకు పైగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించి, తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఆ లేఖలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. సీఎం సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి గురించి పేర్కొన్న అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి. పొంగులేటి మాపై కక్షగట్టారు!: కొండా మురళి క్రమశిక్షణ కమిటీ భేటీకి వెళ్లడానికి ముందే ప్రచారంలోనికి వచ్చిన ఆ లేఖలో తొలుత మంత్రి పొంగులేటి గురించి ప్రస్తావించినట్లు సమాచారం. 2007లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో దళితులు, గిరిజనులకు ఎక్కువ సీట్లు వచ్చేలా తాను పనిచేశానని, అందుకే జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు రిజర్వ్‌డ్ కేటగిరీకి వెళ్లాయని తెలిపారు. ఈ పరిణామంతో సీటు కోల్పోయిన కాంగ్రెస్ సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి.. అందుకు తానే కారణమని చెబుతూ రాజకీయాలకు దూరమయ్యారని చెప్పారు. ఇప్పుడు ఆయన అల్లుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వచ్చి, ఆ కోపంతో తన సతీమణి, మంత్రి కొండా సురేఖపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్‌రెడ్డి గతంలో కొండా సురేఖపై పోటీ చేస్తే 2 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, డీలిమిటేషన్‌లో ఆయన సీటు ఎగిరిపోయేందుకు కూడా తానే కారణమని నరేందర్‌రెడ్డి కోపం పెంచుకున్నారని లేఖలో పేర్కొనట్లు సమాచారం.

**మా సాయం పొంది.. మాకే వ్యతిరేకంగా..**

జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల గురించి కూడా కొండా మురళి తన లేఖలో వివరించినట్లు తెలిసింది. వర్ధన్నపేటలో తమ ప్రభావం బలంగా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో సత్సంబంధాలున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నుంచి గత ఎన్నికల్లో తననే పోటీ చేయాలని ప్రజలు కోరినా టీడీపీ నుంచి వచ్చిన గండ్ర సత్యనారాయణకు మద్దతిచ్చామని, ఇప్పుడు ఆయన తమకు వ్యతిరేకంగా ఇతర నేతలతో కలిశారని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం. ములుగు నియోజకవర్గానికి చెందిన మంత్రి సీతక్కతో తమకు ఎలాంటి విభేదాలు లేవని మురళి తెలిపారు. మంత్రులు సురేఖ, సీతక్క మధ్య గ్యాప్ వచ్చిందని కడియం శ్రీహరి మీడియాలో పెయిడ్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల పూర్తిగా తమ నియోజకవర్గమేనని, అందులోనే తమ స్వగ్రామం ఉందని గుర్తుచేసిన ఆయన.. ఎన్నికల సమయంలో రేవూరి అభ్యర్థన మేరకు మనస్ఫూర్తిగా సహకారం అందించినట్లు తెలిపారు. అయినా ప్రకాశ్‌రెడ్డి తమకు వ్యతిరేకంగా గూడుపుఠాణీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డట్లు తెలిసింది. నాయిని రాజేందర్‌రెడ్డి (వరంగల్ వెస్ట్) కూడా ఎన్నికల సమయంలో తమ మద్దతు కోరారని, ఇప్పుడు తమ నియోజకవర్గంలోకి వచ్చి (వరంగల్ ఈస్ట్) ఎలక్ట్రిసిటీ అధికారులకు పోస్టింగులు ఇప్పించుకుంటున్నారని అభ్యంతరం తెలిపారు. తమ పరిధిలోనికి వచ్చే ఎంజీఎం ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. జనగామలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తమతో బాగానే ఉంటున్నారని వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి వచ్చి స్థానిక కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇందిరకు చుక్కలు చూపిస్తున్నారని, కేడర్‌ను టార్చర్ చేస్తున్నారని ఆరోపించారు. పాలకుర్తిలో యశస్వినిరెడ్డి, డోర్నకల్ రాంచంద్రునాయక్‌లతో కూడా తమకు ఇబ్బంది లేదని మురళి తెలిపినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇప్పటివరకు ఒక్క ఎన్నిక కూడా గెలవలేదని తెలిపారు.


**మా పవర్ గురించి చెప్పాల్సిన పనిలేదు**

తాము బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేటప్పుడు 26 మంది కార్పొరేటర్లు తమతో వచ్చారని, వరంగల్‌లో కొండా దంపతుల పవరేంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని కూడా ఆ లేఖలో మురళి పేర్కొన్నట్లు తెలిసింది. అయితే, ఆ లేఖ గురించి తనకు తెలియదని, బయట ఏం ప్రచారం జరుగుతుందో తన దృష్టికి రాలేదని క్రమశిక్షణ కమిటీ భేటీ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొండా మురళి వ్యాఖ్యానించడం కొసమెరుపు.

# బయో ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు ఇక మరింత ఈజీ

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో బయో ఎనర్జీ విస్తరణకు మరింత ఊతమిచ్చేలా వేగంగా చర్యలు చేపడుతున్నారు. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ శనివారం దీనికి సంబంధించి సవరించిన మార్గదర్శకాలను ప్రకటించింది. మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పనితీరు ఆధారిత పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే లక్ష్యంగా కొత్త సవరణలను తీసుకొచ్చారు. జాతీయ బయోఎనర్జీ కార్యక్రమం కింద వ్యర్థాల నుండి శక్తి ని ఉత్పత్తి చేసే కార్యక్రమానికి ఇవి ఎంతో సహకరిస్తాయి. కొత్తగా తెచ్చిన సవరణలు వల్ల ఉపయోగం ఏంటంటే, ఈ ఫ్లాంట్స్ పెట్టాలనుకునే వాళ్లకి ఫ్రేమ్‌వర్క్ ప్రక్రియ సులభతరమవుతుంది. ఈ ప్రాజెక్టులు పెట్టడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని వేగంగా అందిస్తారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న ఇంకా మధ్య తరహా సంస్థలకు ఫ్రెండ్లీ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

అంతేకాక, ఈ సవరించిన మార్గదర్శకాలు, ప్లాంట్ల ఏర్పాటుకు డాక్యుమెంటేషన్ వర్క్‌ని బాగా తగ్గిస్థాయి. తద్వారా ఫ్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు త్వరితగతిన వస్తాయి. కంప్రెస్డ్ బయోగ్యాస్ బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరచ డానికి ఈ సవరణలు వీలు కల్పిస్తాయి. తద్వారా 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యం చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. బయో ఎనర్జీ అనేది జీవ సంబంధమైన (బయోమాస్) పదార్థాల నుండి ఉత్పత్తి అయ్యే శక్తి. ఇది పునరుత్పాదక శక్తి వనరు, ఇది మొక్కలు, చెట్లు, వ్యవసాయ వ్యర్థాలు, జంతు వ్యర్థాలు, ఇంకా ఇతర సేంద్రీయ పదార్థాల నుండి తయారవుతుంది. ఆయా పదార్థాలను దహనం, లేదా ఇతర ప్రక్రియల ద్వారా



శక్తిగా మార్చవచ్చు.

**బయో ఎనర్జీ రకాలు:**

బయోఫ్యూయల్స్: బయోఎథనాల్, బయోడీజిల్ వంటివి, ఇవి రవాణా కోసం ఉపయోగించబడతాయి.

బయోగ్యాస్: సేంద్రీయ వ్యర్థాల నుండి ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువు, వంట ఇంకా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది.

బయోమాస్ ఎనర్జీ: చెక్క, వ్యవసాయ అవశేషాలు, లేదా ఇతర సేంద్రీయ పదార్థాలను దహనం చేసి వేడి లేదా విద్యుత్ ఉత్పత్తి చేయడం.

ప్రయోజనాలు:

పునరుత్పాదకం మరియు పర్యావరణ అనుకూలమైనది.

ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

వ్యర్థాలను ఉపయోగించడం ద్వారా వ్యర్థ నిర్వహణకు సహాయపడుతుంది.

**ఉదాహరణలు:**

చెరకు నుండి బయోఎథనాల్ తయారీ.

గోబర్ గ్యాస్ ప్లాంట్ల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి.

## ఆఖరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు

-మొదటిపేజీ తరువాయి

పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. ఆచార్య స్మారకార్థం తపాలా బిళ్ల ఆవిష్కరించారు. ఆచార్యుడి జీవిత విశేషాలతో కూడిన ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కార్యక్రమ నిర్వాహకులు 'ధర్మ చక్రవర్తి' బిరుదు ప్రదానం చేశారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈ బిరుదుకు తాను అర్హుడినని భావించడం లేదని చెప్పారు. కానీ, గురువులు, యోగుల నుంచి ఏదీ లభించినా దాన్ని ప్రసాదంగా స్వీకరించడం మన సంప్రదాయం, సంస్కృతిలో భాగమని తెలిపారు. అందుకే 'ధర్మ చక్రవర్తి' ప్రసాదాన్ని స్వీకరించి, భరతమాతకు అంకితం ఇస్తున్నానని ఉద్ఘాటించారు.

**మానవ జన్మకు అసలైన పరమార్థం అదే**

భారతీయ తాత్విక చింతనకు సేవ, మానవత్వం మూల స్తంభాలని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. హింసను హింసతోనే అణచివేసే ధోరణి ప్రపంచంలో కొనసాగిందని, కానీ, మన దేశం అహింస అనే ఆయుధం అందించిందని చెప్పారు. మానవ సేవే మహోన్నతం అని మన దేశం బోధించినట్లు తెలిపారు. షరతులు లేకుండా, నిస్వార్థంగా సాటి మానవులకు సేవ చేయడమే మానవ జన్మకు అసలైన పరమార్థమని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అచార్య శ్రీవిద్యానంద్‌జీ మహారాజ్ ఆశయాలు, బోధనలే స్ఫూర్తి అని తెలిపారు. పీఎం ఆవాస్ యోజన, జల్‌జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ యోజన వంటి పథకాలను సంతృప్త స్థాయిలో అందించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజంలో ఆఖరి వ్యక్తికి సైతం ఈ పథకాలు అందాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. 'ప్రజలంతా కలిసి పని చేయాలి.. కలిసికట్టుగా ఎదగాలి' అని ఆచార్య విద్యానంద్‌జీ మహారాజ్ బోధించారని, అదే తమ సంకల్పమని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?




న్యూఢిల్లీ

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎంపికపై రాజకీయ వర్గాల్లో, పార్టీ వర్గాల్లోనూ చర్చలు జోరుగా సాగుతున్నాయి. జేపీ నడ్డా పదవీకాలం ముగిసి రెండేళ్లయినా, ఇంకా కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయలేదు. బీజేపీ వర్గాల నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం.. జూలై రెండో వారంలో బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉంది. బీజేపీ నియమావళి ప్రకారం, జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముందు కనీసం సగం రాష్ట్ర శాఖల (స్టేట్ యూనిట్ల) అధ్యక్ష ఎన్నికలు పూర్తవ్వాలి. దేశవ్యాప్తంగా బీజేపీకి 37 రాష్ట్ర శాఖలు ఉన్నాయి. అంటే 19 రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ మొదలవుతుంది. ఇప్పటివరకు పార్టీ 14 రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తిచేసింది. మిగతా ఐదు రాష్ట్రాల ఎన్నికలు కూడా త్వరలో పూర్తయ్యే అవకాశముంది. జూలై రెండో వారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఇలా..**

బీజేపీ దశలవారీ ప్రక్రియ ద్వారా అధ్యక్షుడిని ఎంచుకుంటుంది. ముందుగా బూత్ అధ్యక్షులు, ఆ తర్వాత మండల అధ్యక్షులు, తర్వాత జిల్లా అధ్యక్షులను ఎన్నుకుంటారు. సగం జిల్లాల అధ్యక్షులు ఎంపికైన తర్వాత రాష్ట్ర అధ్యక్షుడిని నియమిస్తారు. అలాగే 19 రాష్ట్ర అధ్యక్షులు ఎన్నికైన అనంతరం జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమమవుతుంది. చాలా సందర్భాల్లో ఈ ఎన్నికలు ఏకగ్రీవ పద్ధతిలోనే జరుగుతాయి. పార్టీ నేతలు, ఆర్ఎస్ఎస్ నాయకత్వం కలిసి బీజేపీ జాతీయ అధ్యక్ష అభ్యర్థిని ఖరారు చేస్తారు.

**కొత్త అధ్యక్షుడి ముందు సవాళ్లు**


జేపీ నడ్డా జనవరి 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలం జనవరి 2023లోనే ముగిసింది. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని పొడిగించారు. ఇప్పుడు బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకంపై దృష్టి పెట్టారు. కొత్త అధ్యక్షుడి ఆధ్వర్యంలోనే 2025లో బిహార్, 2026లో పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ ఎదుర్కోవాల్సి ఉంది.

**కుల, ప్రాంత సమీకరణపై దృష్టి**

కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయడంలో కుల సమీకరణ, ప్రాంతీయ ప్రాతినిధ్యం, రాబోయే ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటారు. పలువురు కేంద్ర మంత్రుల పేర్లు కూడా చర్చకు వస్తున్నాయి. అందువల్ల కేంద్ర కేబినెట్‌లో మార్పులు, కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మంత్రివర్గ విస్తరణలు జరిగే అవకాశాలున్నాయి. ప్రధానమంత్రి మోదీ జూలై 2 నుంచి 9వ తేదీ వరకు ఐదు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఆయన విదేశాల నుంచి తిరిగివచ్చిన తర్వాత, జూలై రెండో వారంలో కొత్త జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## రా చీఫ్‌గా పరాగ్ జైన్

న్యూఢిల్లీ: రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ కొత్త చీఫ్‌గా పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు పదవీకాలంలో కొనసాగుతారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది. దీంతో జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు. పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో జైన్ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ మిలటరీ కదలికలు, ఉగ్ర స్థావరాలు వంటి కీలక ఇంటెలిజెన్స్ సమాచారం సేకరణలో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.




**పరాగ్ జైన్ ఎవరు?**

పంజాబ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్‌కు వ్యూహాత్మక ఇంటెలిజెన్స్ వర్క్, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌లో విశేషానుభవం ఉంది. ప్రస్తుతం 'రా'లో ఆయన రెండవ మోస్ట్ సీనియర్‌గా ఉన్నారు. 'రా'లో 15 ఏళ్లుగా అంకిత సేవలందిస్తూ.. భారతదేశ కౌంటర్ టెర్రరిజం ఆర్కిటెక్చర్‌గా కీలక భూమిక పోషిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. దీనికి ముందు చండీగఢ్‌లో సీనియర్ సూపరింటెండెంట్‌గా కూడా పని చేశారు. గ్లోబల్ ఇంటెలిజెన్స్ అనుభవం కూడా జైన్‌కు విశేషంగా ఉంది. కెనడాలోని అట్టావాలో ర్యాడికల్ సిక్కు వేర్పాటువాద నెట్‌వర్క్‌ను ట్రాక్ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. శ్రీలంకలోనూ దౌత్య ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

## పౌరాణిక చిత్రాల బ్రహ్మ

# కమలాకర కామేశ్వరరావు

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం. కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినీఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలనుబీ న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు. 1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బుక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయాన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'వస్త్రాపహరణం', 'మానసంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె.వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు. బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు



ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే. కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు. ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహాత్మ్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు.

1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహామంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫిస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది. కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్.వి.రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు. అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి. పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్థానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు. 'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం', 'సంతోషిమాత వ్రత మహాత్మ్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి. దర్శకుడిగా కమలాకర కామేశ్వరరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా.. ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే. అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

# భారతీయ గణాంకాల పితామహుడు

ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ (1893 జూన్ 29 – 1972 జూన్ 28) భారతీయ శాస్త్రవేత్త, అనువర్తిత గణాంకశాస్త్రవేత్త. భారత ప్రణాళిక వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, భారత ప్రణాళిక పథానికి పి.సి.మహలనోబిస్ నిర్దేశకుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక కొలత అయిన "మహలనోబిస్ డిస్టెన్స్" ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించాడు. 1893లో కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ భౌతిక శాస్త్రంలో శిక్షణ పొంది, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా రిటైరైనాడు. అతనికి గణాంక శాస్త్రంలో కల ఆసక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించి చివరికి ఆ రంగంలోనే జగత్ప్రసిద్ధి చెందినాడు. గణాంక శాస్త్ర రంగంలో అతని సేవలకు గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ పెల్లోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహా దారుడిగా నియమించ బడ్డాడు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో మహలనోబిస్ కీలకపాత్ర వహించాడు. 1949 జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ గణాంకాలకు ప్రాతిపదిక స్వరూపాన్ని ఇచ్చాడు. 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో అతని కృషి అనిర్వచనీయం. భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆ ప్రణాళిక నమూనా మహలనోబిస్ నమూనా గా ప్రసిద్ధిగాంచింది. 1893 జూన్ 29 న కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఆయన పూర్వీకుల స్వస్థలం నేటి బంగ్లాదేశ్ ప్రాంతం. జీవనోపాధి కోసం మహలనోబిస్ తాత కోల్‌కత ప్రాంతానికి చేరి స్థిరపడ్డాడు. మహలనోబిస్ బాల్యం, విద్యాభ్యాసం కూడా కోల్‌కత లోనే కొనసాగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో ఆయనకు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే బోధించారు. 1912లో భౌతిక శాస్త్రం (ఆనర్స్) లో పట్టభద్రుడయ్యాడు. మహాలనోబిస్ 1913 లో లండన్ బయలుదేరి కేంబ్రిడ్జ్ లోని కింగ్స్ కాలేజీలో చేరాడు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం అభ్యసించాడు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌ను విశ్వ విద్యాలయంలో కలిశాడు. అభ్యసనం పూర్తి కాగానే మహలనోబిస్ కోల్ కత లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతిక



శాస్త్ర అధ్యాపకుడిగా ప్రవేశించాడు. 30 సంవత్సరాల పాటు సేవలందించి చివరగా ప్రిన్సిపాల్ గా రిటైరయ్యాడు. పి.సి.ఎం గా స్నేహితులచే పిలువబడిన ఆయన... ప్రమథ నాథ్ బెనర్జీ (మింటో ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్), నిఖిల్ రంజన్ సేన్ (ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్) మరియు సర్ ఆర్ఎన్ ముఖర్జీలతో కలిసి, మహాలనోబిస్ 1932 లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఆ సంస్థ 1959 లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ప్రకటించ బడింది. 1933లో భారత గణాంక శాస్త్ర పత్రిక సాంఖ్య ప్రచురణను ఆయన ప్రారంభించాడు. 1940 లలో శాంపిల్ సర్వే మీద అతను సాగించిన పరిశోధనల ఫలితంగా 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపితమైంది.

ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడిగా ఉన్నపుడే గణాంక శాస్త్రజుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1945లో లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక కమిషన్ సభ్యుడిగా నియమించ బడ్డాడు. 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. దీనితో దేశానికి ఆర్థిక, గణాంక సేవలందించడానికి అవకాశం లభించింది. 1950 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపన్యాసంలో జాతీయ ప్రణాళిక విధానంలో గణాంక శాస్త్రం అంతర్భాగం అని పేర్కొన్నాడు. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్) స్థాపనలో ప్రముఖ పాత్ర వహించాడు. స్థూల జాతీయోత్పత్తి, సంబంధిత ఇతర అంశాలను అంచనా వేయడం ఈ సంస్థ బాధ్యత. జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ లెక్కలకు ప్రాతిపదిక స్వరూపాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్ ప్రణాళిక విధానానికి ప్రభావితుడైన జవహర్ లాల్ నెహ్రూ దేశంలో కూడా ఒక ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు దశలో పి.సి.మహలనోబిస్ ప్రణాళిక విధాన రంగంలో ప్రవేశించాడు. 1950లో ప్రణాళిక సంఘం స్థాపితమైనప్పటి నుంచి గణాంక శాస్త్ర సలహాదారుడిగా సేవలందించాడు. 1955 నుండి 1967 ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమించ బడ్డాడు. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇచ్చిన రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో పి.సి.మహలనోబిస్ పాత్ర అనిర్వచనీయం. ఇది మహలనోబిస్ నమూనాగా ప్రసిద్ధి చెందినది. వర్తమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ కరమైన ప్రమాణాలను మహలనోబిస్ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రవేశ పెట్టాడు. ప్రణాళిక ఆలోచనలకు నిర్దిష్ట రూపం కల్పించడంలో మహలనోబిస్ ఎంతో సహకరించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కార్యదర్శిగా పనిచేశాడు. విశ్వ భారతి విశ్వ విద్యాలయంతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు. 1944లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి వెల్డన్ మెడల్ పురస్కారం సొంతం చేసుకున్నాడు. 1945లో లండన్ లోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ సభ్యత్వం పొందాడు. 1957లో అంతర్జాతీయ గణాంక సంస్థ గౌరవ అధ్యక్షుడిగా హోదా పొందాడు. 1968లో భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారం చే గౌరవించింది. భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన మహలనోబిస్ తన డెబ్బై తొమ్మిదవ పుట్టినరోజుకు ఒక రోజు ముందు, జూన్ 28, 1972 న మరణించాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మహాలనోబిస్ గౌరవార్థం జూన్ 29 ను జాతీయ గణాంక దినోత్సవంగా ప్రకటించారు.

# ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదెందుకు?

దేశాభివృద్ధికి ఒక ముఖ్యమైన కొలమానం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడం. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం. గత దశాబ్దకాలంగా అన్ని రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ) గత నాలుగున్నర దశాబ్దాల్లో ఇంతటి భారీ స్థాయిలో నిరుద్యోగం ఎన్నడూ లేదని స్పష్టంగా తన నివేదికలో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసి, ఇండియన్ రైల్వేస్ వంటి సంస్థల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు పది లక్షల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటుకు తెలిపింది. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ, దేశం లోపల విపత్తులు సంభవించిన సమయాల్లో ఆదుకునే దేశ రక్షణ (ఆర్మీ) వ్యవస్థలో సైతం లక్షన్నరకు పైగా ఖాళీలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చాయి. అగ్నిపథ్ పథకం ఒక విఫల ప్రయోగం. హడావిడిగా దీన్ని ఏర్పాటు చేయడం, దీనిపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోక పోవడం, కనీసం సమీక్ష కూడా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది! అగ్నివీర్ల సర్వీస్‌ను కేవలం నాలుగేండ్ల వ్యవధికి పరిమితం చేయడం సరైంది కాదు. అతి తక్కువ కాలం మాత్రమే సేవలం దించి ఆ తర్వాత వాళ్లు ఏ రకంగా స్థిరపడగలరు? దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సి టీలు, కళాశాలలు, పాఠశాలలతో సహా మొత్తం విద్యారంగంలో అధ్యా పక, ఉపాధ్యాయ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. దేశంలోని అనేక రంగాల్లో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారు. వీరిలో అనేక మందికి నియామక పత్రాలు కూడా లేవు. లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్, పి.ఫ్, ఆరోగ్య బీమా వంటి కనీస సౌకర్యాలు కొరవడి పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక విద్యా సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతుల్లో ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పని చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగాలు కాకుండా తుమ్మితే ఊడిపోయే విధంగా ఉద్యోగాలు ఉంటే ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల నుండి అంకిత భావం, చిత్తశుద్ధి ఎలా ఆశించగలం? యూపీఏ-1 ప్రభుత్వ హయాం నుండి అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికి ఎంతో మేలు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో లోపాలు ఎదురైనప్పటికీ, దీన్ని మరింత పటిష్టం చేసి ఏడాదికి కనీసం రూ 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయగలిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కీలకం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాధాన్యతను ఏ మాత్రం గుర్తించడం లేదు. అవసరమైన నిధులూ ఇవ్వడం లేదు. పైగా గ్రామీణ ఉపాధి హామీని అన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని జాతీయ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఎప్ప టినుంచో కోరుతున్నా, దానిపై నోరుమెదపడం లేదు. కేంద్ర ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం మే, 2025లో 15–29 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ యువతలో నిరుద్యోగం రేటు 13.7 శాతానికి, అదే అర్బన్ యువతలో 17.9 శాతానికి పెరిగింది. మహిళల్లో అయితే నిరుద్యోగం 5.8 శాతానికి పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ఇచ్చిన నివేదిక గత దశాబ్ద కాలంలో మొత్తం దేశం యువతలో నిరుద్యోగ రేటు 22 శాతానికి చేరుకుందని పేర్కొంది. మరో పక్క సాఫ్ట్ వేర్ రంగంలోని పరిస్థితులు కూడా ఏమంత సజావుగా లేవు. ఉద్యోగాల భద్రత కొరవడింది. పలు ఐ.టి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేశాయి. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకృతమవు తోంది. పలు కంపెనీల్లో వేతన స్తంభన నెలకొన్నది. దేశ సంపద పెరిగింది. కానీ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ దక్కడం లేదు. ఇది మన వ్యవస్థ ప్రధాన వైఫల్యం. ప్రపంచంలో మన దేశ జీడీపీ ఏ స్థానానికి చేరుకున్నదనే దానికన్నా, ప్రజల ఆదాయాలు, పౌష్టికాహారం, విద్య,ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే దేశ ప్రగతి విషయంలో ప్రమాణికాలుగా తీసుకోవాలి. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులకు దేశంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాలి. ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కొరత సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, విద్యార్థులు, మేధా వులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.

# క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ

దామెర గ్రామంలో గడపగడప తిరిగిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

డ్రైనేజీ రోడ్లు కరెంట్ పోల్స్, గృహాలపై ఉన్న లూజు లైన్స్, ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా పరిశీలన

నిజమైన లబ్ధిదారులందరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ






**నాంపల్లి, జూన్ 28( ప్రభాత సూర్య):** క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రోజుకో గ్రామంలో పర్యటిస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ... నాంపల్లి మండలం దామెర గ్రామానికి ఉదయమే చేరుకుని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ వెంటనే అధికారుల ను పిలిచి పరిష్కరించాలని ఆదేశించారు... ముఖ్యంగా డ్రైనేజీలు రోడ్లు పరిశీలించారు వెంటనే ఎంపీడీవో గ్రామ కార్యదర్శి పిలిపించి వారం రోజులు డ్రైనేజీ క్లియర్ చేయాలన్నారు.. గృహాల మీద నుండి కరెంటు లూస్ లైన్స్ ఎక్కువగా ఉండడంతో కరెంటు ఏఈ ని వెంటనే పిలిపించి సమస్యను పరిష్కరించాలన్నారు... కరెంటు విషయంలో నాంపల్లి మండలంలోనే దామెర గ్రామాన్ని రోల్



మోడల్ గా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు... ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు... మరి కొంతమందికి ఇల్లులు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురా నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే జాబితాను సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు చెప్పారు... ఎంతమంది నిజమైన లబ్ధిదారులు ఉంటే అంతమందికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు... అనారోగ్యం పాలైన ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి చికిత్సకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో మాట్లాడి దామెర గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని సూచించారు..

దామర గ్రామ పర్యటనలో శాసనసభ్యులతో పాటు అన్ని శాఖల మండలాధికారులు, అన్ని శాఖల గ్రామీణ అధికారులు, నాంపల్లి మండల ముఖ్య నాయకులు, దామెర గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

# చండూరు మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధికి యాక్షన్ ప్లాన్

చండూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పై మునుగోడు క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా చండూరు మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసుకోవాలి

చండూరు మున్సిపాలిటీ పై జరిగిన సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చండూరు, జూన్ 28( ప్రభాత సూర్య):** చండూరు మున్సిపాలిటీని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకుంటూ అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో చండూరు మాస్టర్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు హైదరాబాదుకు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని ... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కేంద్ర ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, కూడళ్ళ నిర్మాణం, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపాలిటీ పరిపాలన భవనం, పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలపై యాక్షన్ ప్లాన్ రెడీ చేశారు... చండూరు రెవిన్యూ డివిజన్ గా మారిన తర్వాత భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని వారికి సరిపడా మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించారు.. ప్రధానంగా డ్రైనేజ్ సిస్టంపై లోతుగా అధ్యయనం చేసి దానిక నుగుణంగా మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు.. ఈ యాక్షన్ ప్లాన్ ను రానున్న మూడు ఆర్థిక సంవత్సరాలలో విడతల వారీగా అభివృద్ధి చేసుకోవాలని. ఈ అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.. ఈ సమీక్ష సమావేశం లో హైదరాబాద్ కు చెందిన మాస్టర్ ప్లాన్ సీనియర్ కన్సల్టెంట్ సుభాని, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ మనోరమ, ఏఈ నాగ ప్రసాద్, విద్యుత్ ఏఈ గణేష్, చండూరు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# తెలంగాణ మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికు సన్మానం

## తెలంగాణ మైన్స్ ,ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జూన్ 28( ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినతెలంగాణ మైన్స్ ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో ఇసుక మైనింగ్ విషయంలో నూతన పాలసీ విధానంపై వివరించడం జరిగినది అన్నారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటు ధరలకు ఇసుక సరఫరా ఉంటుందని , అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందుబాటులోకి ఉంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాల విషయంలో రాజీ పడబోదని అర్హులైన పేద వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి తమ ధ్యేయమని తెలియజేశారు,

రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపియడమే మంత్రిగా నా బాధ్యతలని తెలియజేయడం జరిగినది,




ఈకార్యక్రమంలో తెలంగాణ మైన్స్,ఇసుకలారి యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,దామోదర్ గౌడ్,

గౌరవ సలహాదారు వెన్నపూజ పరశురాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్,

బాతుక శేఖర్ యాదవ్, సూర్వి చంద్రం గౌడ్, గోధుమ గడ్డ బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న,మల్లేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది.

## పీర్లసావిడి దర్గాపై కూలిన చెట్టు..

-వారం రోజులైనా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు



**వంగూరు, జూన్ 28( ప్రభాత సూర్య):** నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం కోనేటి పురం గ్రామం నడిబొడ్డులో ఉన్న 150 సంవత్సరాల వయసున్న మహావృక్షం ఈదురుగాలులకు ప్రక్కన ఉన్న మైబు స్వామి దర్గా పీర్ల చావడి పై పడింది. దర్గాపై పడి వారం రోజులు అయితుంది పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుడు. ఆ చెట్టుకు 150 సంవత్సరాలు వయస్సు ఉంది అని తరాల క్రింది నాటిదని వృద్ధులు చెబుతున్నారు. వేసవికాలం వస్తే ఆ చెట్టు ఎంతోమంది గ్రామ ప్రజలకు నీడనిస్తుండేది. గ్రామ నడిబొడ్డులో జువ్వి మర్రి చెట్టు ఉండడం వల్ల గ్రామానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చేది. ఏ పార్టీ నాయకుడు వచ్చిన ఏ అధికారి వచ్చిన ఆ చెట్టు కిందనే మీటింగ్ పెడతారు. పండుగలు వస్తేకోలాటాలు ఆడపడుచుల బతుకమ్మలు ఆంజనేయ స్వామి భజనలు ఆ చెట్టు ముందే ఆడుకుంటారు. ఈదురుగాలులకు కూలిపడ్డ జువ్వి చెట్టు ను చూసి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్లు మంజూరు చేయాలని వినతి



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామ యువకులు గ్రామ సమస్యలపై మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలవడం జరిగింది. గుజ్జ నుండి చల్మెడ రోడ్డు, గుజ్జ నుండి ఏపూరి రోడ్డు , గుజ్జ నుండి కోతులారం రోడ్డు , గుజ్జ నుండి లింగ వారి గూడెం రోడ్డు, రోడ్ల నిర్మాణం గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి కచ్చితంగా సాంక్షన్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను,చిన్నం ప్రశాంత్ కుమార్, బొడ్డుల సాంబశివరావు, చిన్నం రాజీవ్, ఏనుగుల బాబు, పోలోజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ జర్నలిస్టు సురేష్ ను పరామర్శించిన సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి....** వనపర్తి పట్టణ మన తెలంగాణ జర్నలిస్టు సురేష్ తల్లి భాగ్యమ్మ శుక్రవారం మృతి చెందింది. శనివారం సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పానగల్ మండలం షాగాపురం గ్రామంలో మృతురాలు భాగ్యమ్మ మృతదేహం పై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.సురేష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు సాక్షి బోలెమోని రమేష్.సూర్య బి. కొండన్న యాదవ్. ఈనాడు ఎండి నయీం.స్వేచ్ఛ యాది రెడ్డి . సాక్షి టీవీ భాను.తెలుగు ప్రభ ఎండి ఖలీల్. ఉన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ చిట్టెడ్డి జనార్దన్ రెడ్డి,



**వలిగొండ, జూన్ 28( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో బీసీ కాలనీ ఇందిరామ్మా ఇండ్ల లబ్ధిదారులు బండారు రాజమ్మ , జినుకల లింగమ్మ, నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చిట్టెడ్డి జనార్దన్ రెడ్డి, హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచ్ లు దానయ్య, చెమ్మయ్య, సింగల్ విండో డెరక్టర్ఆవుల స్వామి,లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త బండి రవి కుమార్,చిట్టెడ్డి దామోదర్ రెడ్డి, పిట్టల సుధాకర్,చిలకమర్రి నరసింహ చారి బ్రహ్మ చారి, లోతుకుంట రాములు,రెబ్బాస్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి రమేష్, సిబ్బంది,అరుర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## సిపిఐ మండల పార్టీ కార్యదర్శిగా దుబ్బాక భాస్కర్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక.



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా దుబ్బాక భాస్కర్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ 15 మండల మహాసభలో ఆయనను తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 35 మంది కౌన్సిల్ మెంబర్లు, 9 మంది కార్యవర్గ సభ్యులు, మరో ఇద్దరిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి మాట్లాడుతూ... సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన సాగునీటి కోసం రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలనీ పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన సిపిఐ పార్టీ నాయకత్వానికి పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ విద్యపై వ్యాపారాన్ని అరికట్టాలి

### సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్



**హైదరాబాద్, జూన్ 28( ప్రభాత సూర్య):** డాక్టర్ ఇ నవీన్ నీకోలస్, ఐఏఎస్ డైరెక్టర్,పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్,సమగ్ర శిక్ష తెలంగాణ, హైదరాబాద్ లోని వారి ఛాంబర్లో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. తెలంగాణలో ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న అక్రమలను, దోపిడీని ప్రభుత్వ పెట్టిన నిబంధనలను ఉలంఘిస్తున్న చౌటుప్పల్ లోని శ్రీ చైతన్య, నారాయణ, అంబిటస్, త్రినిటీ లలో అధిక ఫీజులు, భవనాలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టలని కోరారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు- చిలువేరు(పాల)- అంజయ్య



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలివేరు(పాల) అంజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికీ, మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికి అయినా ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు మానుకొవాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెపుతారని అన్నారు.

## దూదేకుల కులస్తులకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలి

### -ఖమ్మం జిల్లా అధ్యక్షులు బడేసాహెబ్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** అత్యంత వెనుకబడిన ముస్లిం వర్గంలోని దూదేకుల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని దూదేకుల ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు బడేసాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న సంఘ కార్యాలయంలో జరిగిన ఖమ్మం జిల్లా దూదేకుల సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకుల కులస్తులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో రాజీవ్ యువ వికాసం లోన్లలో తదితర సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దూదేకుల సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ కు ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి వచ్చిన సందర్భంగా వారిని సంఘ సభ్యులు శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లాసాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిక్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సైదులు జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ జిల్లా కోశాధికారి షేక్ జానీ టీచర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి నాయకులు షేక్ బాదుల్లా షేక్ పీరా హుస్సేన్ షేక్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 31263, ప్రస్తుతం లక్షకు పైనే, రాబోయే రోజుల్లో జనాభా ఇంకా పెరుగుతుంది
- 2011 లెక్కల ప్రకారమే ఇప్పటికి తాగునీటి కేటాయింపులు
- భవిషత్తు లో శివన్న గూడెం రిజర్వాయర్ నుండి చౌటుప్పల్ పట్టణానికి తాగునీరు అందించేలా డిపిఆర్ సిద్ధం చేస్తున్నాం
- పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలి
- రాబోయే 30 సంవత్సరాలకు సరిపడా శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందించాలి
- చౌటుప్పల్ మున్సిపాలిటి పై జరిగిన సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, జూన్ 28( ప్రభాత సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . మునుగోడు లోనికి క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవడానికి అవసరమయ్యే మాస్టర్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు హైదరాబాద్ కు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని గారు.. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన స్టేటస్ను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, వాన నీటి కాలువలు, మురుగు నీరు శుద్ధి చేసే ప్లాంట్లు, పార్కుల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపల్ పరిపాలన భవనము, షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణాల అభివృద్ధి తో పాటు సమగ్ర అభివృద్ధి పై ఫోకస్ పెట్టారు. వర్షాకాలంలో లక్కారం చెరువు నుండి వచ్చే వర్షపు వరద నీటి మళ్లింపు ఎటువైపు చేపట్టాలనే అంశంపై స్థానిక నాయకులు పలు సూచనలు చేశారు... 2011 జనాభా లెక్కల ప్రకారం నిర్ణయించిన తాగునీటి కేటాయింపుల ప్రకారం మాత్రమే ఇప్పటికీ తాగునీరు వస్తుందని.. కానీ ఇటీవల గుణాత్మకంగా జనాభా పెరగడంతో ఆ త్రాగునీరు సరిపోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకొచ్చారు... ప్రస్తుతం లక్ష జనాభా నివసిస్తున్న చౌటుప్పల్ పట్టణానికి, అదేవిధంగా మరో 30 సంవత్సరాల భవిష్యత్తుకు సరిపడే విధంగా త్రాగునీరు అందించడానికి శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకురావడానికి డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు... రాబోయే కాలంలో చౌటుప్పల్ జనాభా 5 లక్షల వరకు చేరుకునే అవకాశం ఉందని, ఒకవైపు ఇండస్ట్రియల్ పార్కు పూర్తయితే వేలాదిమంది ఉపాధి కోసం చౌటుప్పల్ కు వస్తారని, హైదరాబాద్కు దగ్గర ప్రాంతం కావడంతో ఎక్కువ సంఖ్యలో చౌటుప్పల్ ప్రాంతంలో నివాసం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎంత జనాభా పెరిగినా కూడా ఆ జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు.. ప్రస్తుతం జీవన ప్రమాణాలు పెరిగిపోతున్నాయని పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగానే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లక్కారం చెరువు, ఊర చెరువు నాగులకుంట చెరువులకు వచ్చే మురుగునీరుని బైపాస్ చేసి ఆ చెరువుల్లో వర్షపు నీరు నిలిచేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. చెరువులను సుందరీకరించుకోవడం వల్ల పట్టణంలో నివసించే కుటుంబాలు ఆహ్లాదకరంగా గడపడానికి వీలుంటుం దన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ మనోరమ, చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మొహమ్మద్ జావేద్‌కు అవకాశం దక్కేనా?

### -నికార్సైన కాంగ్రెస్ నేత మొహమ్మద్ జావేద్ కు ఈసారైనా న్యాయం జరిగే నా

**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుండి అంచలు అంచెలుగా ఎదిగిన మైనార్టీ నేత మహమ్మద్ జావేద్ గత పది ఏండ్లు ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేసి కేసుల పాలై 2023 ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ టికెట్ దక్కే సమయంలో త్యాగం చేయాల్సి వచ్చింది. అనంతరం ఎలాంటి పార్టీ పదవులలో నామినేటెడ్ పదవులలో అవకాశం దక్కలేదు. 2014, 2018, 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థిగా మొదట ప్రతిపాదించిన పేరు మొహమ్మద్ జావేద్. 2014 లో పువ్వాడ అజయ్ కుమార్ పార్టీలో చేరడం. 2018లో పొత్తు ధర్మంలో భాగంగా సీటును టీడీపీకి కేటాయించడం. 2023లో ప్రకటన తరువాయి అనుకున్న తరుణంలో సీనియర్ నాయకుడు



తుమ్మల నాగేశ్వర రావు పార్టీలో చేరడంతో మహమ్మద్ జావేద్ కు అవకాశం దక్కకుండా పోయింది. ఖమ్మం నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం అన్ని బూతుల్లోనూ క్రియాశీలక కార్యకర్తలను తయారు చేయడం జావేద్ సాధించిన ఘనతగా అని చెప్పుకోవాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 1.35 లక్షలు పైగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. అనర్గళంగా తెలుగులో మాట్లాడగలడం కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు నాయకులకు జావేద్ పై అభిమానం సానుకూల అంశాలు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన జావేద్ కు అవకాశం ఇవ్వాలని ఆయన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మెజారిటీ ఓటర్లంతా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలే అధికం. మహమ్మద్ జావేద్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అవకాశం ఇస్తే సునాయాసంగా గెలిచే అవకాశం ఉంది. ఈ విధంగానైనా జావేదుకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించి నికార్సైన కాంగ్రెస్ నేత జావేద్ కు న్యాయం చేయాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.

## జులై 1న ఖమ్మంలో ఎల్‌హెచ్ పిఎస్ ఆవిర్భావ సభ

**ఖమ్మం /ప్రభాత సూర్య బ్యూరో :** లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) ఆవిర్భావ దినోత్సవ సభ జూలై 1వ తేదీన ఖమ్మం పాత బస్టాండ్ ఎదుట గల శ్రీధర్ లాడ్జి కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించనున్నట్లు ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్ వీరానారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన లంబాడీల అభివృద్ధి అభ్యున్నతిను కాంక్షిస్తూ వారి హక్కుల సాధనకు ఒక వేదికగా లంబాడి హక్కుల పోరాట సమితి నంగా రాబేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) 1997 జులై ఒకటవ తేదీన ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ మహాజ న ఉద్యమ నిర్మాత సామాజిక ఉద్యమ సూర్యుడు మా రోజు వీరన్న సూచన సలహాల నేపద్యంలో ఆవిర్భవించిన ఈ సంఘం ఇప్పటికీ 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ఉద్యమ ఫలితంగానే తండాలను గ్రామ పంచాయితీలు మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇంకా సాధించాల్సిన డిమాండ్లు చాలా ఉన్నాయని ప్రధానంగా ఎస్టి రిజర్వేషన్ల పెంపుదల మైదాన ప్రాంతాలలో ఐటిడిఏల స్థాపన గిరిజన కార్పొ రేషన్ పటిష్టత లంబాడీల భాష గోర్ బో లి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం వంటివి ఉన్నాయన్నారు. సభలో వీటిపై చర్చించడమే కాకుండా లంబాడీల హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై తీర్మానం ప్రకటిస్తామన్నారు. ఉద్యమం పోరాటం ఫలితంగానే డిమాండ్లు నెరవేర్చుకోగలమని లేనిపక్షంలో మన ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయం భాష తో పాటు లంబాడీల అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుత సంక్లిష్ట భారత రాజకీయాలలో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక అత్యంత అవశ్యకర అంశమని స్పష్టం చేశారు. జూలై 1న ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు ముందూ ఆర్ అండ్ బీ పూలే చౌక్ లో సంఘం జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడి నుండి సభ జరిగే ప్రాంతం శ్రీధర్ లాడ్జి వరకు ప్రదర్శన ఉం టాయన్నారు. సభ లో బహుజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెల్లంకొండ



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగేశ్వరావు ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామ అంజిరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ నాగేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం 1969 లో రవీంద్రనాథ్ దీక్ష చేసింది ఖమ్మం జిల్లా నుంచే మలిదశ ఉద్యమం ఖమ్మం నుండి ప్రారంభమైందని అన్నారు. నాడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ హామీ ఇచ్చిందని ఇప్పటివరకు ఎలాంటి అమలు జరగలేదని అమలయ్యే వరకు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు సామ అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాధనాన్ని దోచుకున్న వారు చరిత్రలో "కొట్టు"కుపోయారు

**బద్వేలు :** ప్రజాధనాన్ని దోచుకుని దుర్వినియోగం చేసిన నాయకులు చరిత్రలో "కొట్టు"కు ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బద్వేల్ లో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రం ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సాయపడాలని అటువంటి వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. చెత్త నుండి సంపద సేకరించే విధంగా సచివాలయ ఉద్యోగస్తులు ఆలోచన విధానాలు ఉండాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతిరోజు సేకరించి చెత్త నుండి ప్లాస్టిక్కు వేరుచేసి 40 రోజులు పాటు మట్టిలో విలువ చేస్తే రైతులకు ఉపయోగకరమైన కంపోస్ట్ సంపద ను అందించగలుగుతామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దత్తత గ్రామాల దిశగా అధికారులు ప్రజలను ప్రేరేపించాలని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చే సమయానికి సంవత్సర క్రితం గ్రామాల అనుసంధానం లేకుండా దుర్భర స్థితిలో ఉన్న రోడ్లకు రోడ్ల అభివృద్ధికి కొన్ని కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు డ్రైనేజ్ అభివృద్ధి వంటి పనులను కేంద్రం రాష్ట్ర నిధులతో ప్రణాళిక బద్ధంగా ముగిస్తామని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# మోడీకి ధర్మచక్రవర్తి బిరుదు

**న్యూఢిల్లీ :** జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద జీ మహారాజ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి "ధర్మ చక్రవర్తి" బిరుదు ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని ప్రధానమంత్రి మోదీ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నేను దీనికి తగినవాడిని కాదని నేను భావిస్తున్నాను. కానీ సాధువుల నుండి మనం ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరిస్తాం అనేది మన సంస్కృతి. కాబట్టి, నేను ఈ ప్రసాదాన్ని వినయంగా స్వీకరించి మా భారతికి అంకితం చేస్తున్నాను." అని అన్నారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి ఈ శతాబ్ది ఉత్సవాలు నాంది పలుకుతాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ



కార్యక్రమాలు గౌరవనీయ జైన నాయకుడి ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ జూన్ 28, 1987న 'ఆచార్య' బిరుదును పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. "ఇది కేవలం గౌరవం కాదు, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార" అని మోదీ అన్నారు. ఈ వేడుకలను క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలుగా అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి ఆచార్యకు తన నివాళులర్పించారు. శత జయంతి నివాళిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ గౌరవార్థం స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అంతకుముందు రోజు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి షెకావత్ "ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ జీవితం, వారసత్వం" అనే ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శనలో ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను వర్ణించే కుడ్యచిత్రాలు చిత్రాలు ప్రదర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్... తప్పుడు కథనాలంటూ దాడి

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో ఉన్న మహా న్యూస్ టీవీ చానల్‌పై భారత రాష్ట్ర సమితికి చెందిన కార్యకర్తలు దాడి చేశారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అభ్యంతరకర వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆరోపించారు. ఆఫీసు ఎదురుగా ఉన్న కార్లతో పాటు .. కార్యాలయం లోపలుకు చొచ్చుకు వెళ్లి దాడి చేశారు. రిసెప్షన్ తో పాటు స్టూడియోను కూడా ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు హఠాత్తుగా దాడితో ఉద్యోగులంతా భయాందోళనకు గురయ్యారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ పై మహాన్యూస్ లో అభ్యంతరకర విషయాలు వస్తున్నాయని..తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఈ దాడి చేసినట్లుగా ప్రకటించుకున్నారు. దాడి సమయంలో మహా న్యూస్ స్టూడియోలో హీరో సూహాస్ ఉన్నారు తన కొత్త సినిమా ఉప్పుకప్పురంబు సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంటర్వ్యూ ఇచ్చేందుకు వచ్చారు. దాడులతో ఆయన ఆందోళనకు గురయ్యారు. స్టూడియో ఎదురుగా ఉన్న ఆయన కారును కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు ధ్వంసం చేసినట్లుగా తెలుస్తోంది. దాడి తర్వాత ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాడి చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై మండిపడ్డారు. అంతకు ముందు ట్యాపింగ్ వ్యవహారంలో తనతోపాటు పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరికలు జారీ చేశారు.
అబద్ధాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. కొంతమంది వ్యక్తులు మీడియా ముసుగులో కావాలనే ఇలాంటి నీచమైన దుష్ప్రచారం చేస్తున్నారు. కావాలని కొన్ని మీడియా సంస్థలు మరియు కొంతమందితో జట్టు కట్టి ఒక ముఠాగా మారి చేస్తున్న దుష్ప్రచారంపై చట్టపరంగా తగిన సమాధానం చెబుతాము. గత కొన్ని నెలలుగా కొంతమంది విలేకరుల వేషం వేసుకున్న కొంతమంది మీడియా సంస్థల యజమానులు నా పైన వ్యక్తిగతంగా, మా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననం వలన మా కుటుంబ సభ్యుల పైన తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తున్నాయన్నారు.





మీడియా రూపంలో వీరు చేస్తున్న దాడులు నా శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులను, పార్టీ శ్రేణులను బాధ కలిగిస్తున్నాయన్నారు. కేటీఆర్ ఇలాహెచ్చరికలు జారీ చేసిన కాసేపటికే మహా న్యూస్ పై కార్యకర్తలు దాడులు చేశారుఈ దాడి కేవలం ఒక భవనం మీద జరిగింది కాదని, ఇది నేరుగా పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ జర్నలిజం గురించి గొప్పగా మాట్లాడుతుందని, కానీ ఇప్పుడు ఏకంగా ఒక మీడియా కార్యాలయంపైకి తమ మనుషులను పంపి ధ్వంసం చేయించడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని విమర్శించారు. "మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ మద్దతుదారులు ఎంతోమందిపై సామాజిక మాధ్యమం వేదికగా అసత్య ప్రచారాలు చేశారు, దూషించారు. అప్పుడు మేము మీ ఇళ్ల మీదకు దాడులకు దిగామా?" అని ఆయన ప్రశ్నించారు.
ఇటీవల ఒక టీవీ యాంకర్ ఆత్మహత్య చేసుకున్న ఘటనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరిపై ఆత్మహత్య ప్రేరణ ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఈ దాడికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. తమపై ఉన్న ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి, భయానక వాతావరణం సృష్టించి మీడియా గొంతు నొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచిన మహా న్యూస్ ఛానెల్‌పైనే ఇప్పుడు దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.
నిజాన్ని ఆపలేరంటూ హెచ్చరిక
"మీరు కెమెరాలను పగలగొట్టగలరు కానీ నిజాన్ని కాదు. గొంతులను మూయించగలరు కానీ ప్రశ్నలను ఆపలేరు. ఒక ఛానెల్‌పై దాడి చేయగలరు కానీ జర్నలిజాన్ని అంతం చేయలేరు" అంటూ హెచ్చరించారు. ఇది కేవలం తప్పిదం మాత్రమే కాదని, చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలి

**సిద్దిపేట :** శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలి. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో ఫర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్ కి గాను ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకం కి ఐడెంటిఫై చేసినట్లు మిగతా టార్గెట్ సైతం ఆగస్టు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీల శాతం పెంచాలని, నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు ఇంజనీరింగ్ అధికారులు తరచు



పర్యవేక్షణ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అయినా పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామపంచాయతీ శాఖ లో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటి పైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారూ. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఎల్లప్పుడూ నీటి శాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ లకు ముందస్తు ప్రిపరేషన్ లో ఉండాలన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ- 2025 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, పంచాయతీ రాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు హైదరాబాద్ లక్డీకపూల్‌లోని హోటల్ అశోక్‌లోబిసి కమిషన్ మాజీ చర్మెన్ డా. వకుళాభరణం అధ్యక్షత శనివారం బీసీ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది వవ సమావీశానికి మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సామాజిక శాస్త్రవేత్త నరగోని, వివిధ రాజకీయ పార్టి లు, 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే గ్రామ?నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండ్‌ను 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో సమర్థించారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖీ. కృష్ణయ్య నేతృత్వం వహించగా, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. వవ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ "బీసీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ? ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కూడ పంపలేదు. ఇది ప్రభుత్వ వైఖరిపై బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది," అన్నారు."ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణంగా స్పందించాలి. రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాన్ని చేరవేయాలి. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ? తగిన డేటా, కమిషన్ నివేదికల తర్వాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తాం. ప్రభుత్వం మోసం చేస్తే ? మండల కార్యాలయాల వద్ద నిరసనలు చేస్తాం, ఎన్నికల ప్రచారం నిలిపేస్తాం. అవసరమైతే ఎమ్మెల్యేలు ఊర్లలో తిరగలేని పరిస్థితులు తలెత్తుతాయి," అని హెచ్చరించారు.అనంతరం మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా, ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంలోని 243–ఆ(6), 243–ు(6) ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలవ్వాలి. ఇది అధికారమిత్రుల కృప కాదని, న్యాయమైన హక్కని గుర్తించాలి," అన్నారు. సామాజిక శాస్త్రవేత్త నరగోని మాట్లాడుతూ "బీసీలను స్థానిక ఎన్నికల వ్యవస్థ నుంచి దూరంగా ఉంచడం మాత్రమే కాకుండా ? కోట్లాది ఓటర్ల అభిమతాన్ని తక్కువ చేయడమే. రాష్ట్రంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన నేతలు కూడా మౌనంగా ఉండటం బాధాకరం. ఈప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా బీసీలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గమనించి తక్షణంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే ఇది సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీసే పరిస్థితులకు దారితీయొచ్చు," అని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్టు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య," అన్నారు."ఈ పరిస్థితుల్లో బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి, రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరనున్నాం. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానం కూడా ఈ సమావేశంలో ఆమోదించబడింది," అని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు

**పెద్దపల్లి :** జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 5000 లంచం తీసుకుంటూ ఆర్ఐ తోపాటు బిల్ కలెక్టర్ ఏసిబికి చిక్కారు. సుల్తానాబాద్ లో నూతనంగా నిర్మించిన ఇంటికి నెంబర్ ఇచ్చేందుకు 5000 లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్ విజయ్ ఏసిబికి పట్టుపడ్డారు. ఏడాదికాలంగా ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఇబ్బందులు గురి చేయడంతో బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ ఏసిబిని ఆశ్రయించాడు. దీంతో 5000 రూపాయలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిల్ కలెక్టర్ విజయ్ ద్వారా ఆర్ఐ వినోద్ స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి 5000 నగదు సీజ్ చేశారు. ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేశారని బాధితుడు ప్రసాద్ తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు రేపు కోర్టులో హాజరు పరుస్తామని ఏసిపి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## తప్పుడు కథనాలపై న్యాయ పోరాటం

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనతో పాటు పార్టీ నేతలపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అబద్ధాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ ట్యాపింగ్ కేసు విచారణ శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అగ్రనేతల అరెస్టులు కూడా జరగొచ్చని ఊహాగానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌పై కొంతమంది బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేస్తూ.. టాలీవుడ్ హీరోయిన్ల ఫోన్లు ట్యాపింగ్ చేసి.. వారిని లోబర్చుకోవాలని ప్రయత్నించారంటూ తీవ్రమైన ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ అలాంటి వాటిపై ఘాటుగా స్పందించారు."కొంతమంది వ్యక్తులు మీడియా ముసుగులో కావాలనే ఇలాంటి నీచమైన దుష్ప్రచారం చేస్తున్నారు. కావాలని కొన్ని మీడియా సంస్థలు, కొంతమందితో జట్టు కట్టి ఒక ముఠాగా మారి చేస్తున్న దుష్ప్రచారంపై చట్టపరంగా తగిన సమాధానం చెబుతాం. గత కొన్ని నెలలుగా కొంతమంది విలేకరుల వేషం వేసుకున్న కొంతమంది మీడియా సంస్థల యజమానులు నా పైన వ్యక్తిగతంగా, మా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విషం చిమ్ముతున్నారు. అలాంటి వ్యక్తులు వ్యక్తపరుస్తున్న నీచమైన అభిప్రాయాలు నాపైన వ్యక్తిగతంగా ఎలాంటి ప్రభావం చూపించవు. కానీ పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననం వలన మా కుటుంబ సభ్యుల పైన తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తున్నాయి. మీడియా రూపంలో వీరు చేస్తున్న దాడులు నా శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులను, పార్టీ శ్రేణులను బాధ కలిగిస్తున్నాయి. వారి ఒక్కొక్కరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. కలిసికట్టుగా వెనుక ఉండి నడిపిస్తున్న వారితోపాటు, దుర్మార్గపూరితంగా ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన రీతిలో చట్టపరంగా ఎదుర్కొంటాం." అని కేటీఆర్ పేర్కొన్నారు.

## వివాహేతర సంబంధం... వివస్త్రను చేసి దాడి

**వరంగల్ :** వివాహేతర సంబంధాలు ఇద్దరి జీవితాలను కాదు, కొన్ని కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాలు సైతం తీస్తున్న ఘటనలు గత కొన్ని రోజులుగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఘటన జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న కారణంగా ఓ మహిళను వివస్త్రను చేసి దాడి చేయడంతో పాటు ప్రైవేట్ భాగాల్లో జీడిపోసి హింసించారు.వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కారణంతో వివాహిత పై దాడి చేసి వివస్త్రను చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల క్రితం ఓ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహితను ఆమె బంధువులు చెట్టుకు కట్టేసి కొట్టారు. అంతటితో ఆగకుండా ఆమె వివస్త్రను చేసి దాడి చేశారు. అయినా శాంతించని మహిళ బంధువులు జననాంగాల్లో జీడిపోసి చిత్రహింసలకు గురిచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడి చేసిన వివరాలు సేకరిస్తున్నారు.తాటికాయల గ్రామానికి చెందిన ఓ యువతికి పదేళ్ల క్రితం ములుగు మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అతడికి సమీప బంధువైన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకొని, కొన్నిరోజుల కిందట ఆ మహిళతో కలిసి వెళ్లిపోయారు. తన భర్త వేరే మహిళతో వెళ్లిన విషయాన్ని స్వగ్రామమైన తాటికాయలకు వచ్చి మహిళ తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో ఆ మహిళ తల్లిదండ్రులు, బంధువుల చుట్టుపక్కల గాలించారు. పారిపోయిన ఇద్దరిని వెతికి ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకొచ్చి వారిపై దాడి చేశారు. ఇలాంటి పనులు చేస్తే మా పరువు ఏమవుతుందని, కూతురి జీవితం నాశనం అవుతుందంటూ ఇద్దరిని కొట్టారు. తన భర్తతో వివాహేతర సంబందం పెట్టుకున్న మహిళపై దాడి చేసి ఏం మందు పెట్టావు అంటూ వివస్త్రను చేశారు.

# నిహారిక సినిమా నాయిక..



2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలతోపాటు బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుని సొంతం చేసుకుంది. అలాగే చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సోలో హీరోగా ఆయన నటిస్తున్న తొలి సినిమా ఇదే. గతంలో నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. 'ఆరు, క' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఆమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 'హలో వరల్డ్', సోనీ లివ్ 'బెంచ్ లైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో తెలుగుకి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి మానస శర్మ కథ అందించగా, మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు.

# మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ !

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమాలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో మహేష్ బాబు డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరికొంతమంది స్టార్ హీరోలు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఇదిలా ఉంటే ఇప్పుడు మహేష్ బాబుకు సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ నటించింది. ఆమె ఎవరో తెలుసా.? బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో ఆకట్టుకుంది హాట్ బ్యూటీ అశ్విని. బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అశ్విని. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లోకి రాక ముందు ఎక్కువ మందికి తెలియదు. ఆమె పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలోనూ అశ్విని నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా మరేదో కాదు. సరిలేరు నీకెవ్వరు. మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక నటించింది. అయితే రష్మిక అక్క పాత్రలో అశ్విని నటించింది. రష్మిక పెద్దక్క పాత్రలో హరితేజ నటించగా.. రెండో అక్కగా నటించింది అశ్విని శ్రీ. ఈ సినిమాలో ట్రైన్ ఎపిసోడ్ హైలైట్ అనే చెప్పాలి. ఆ సీన్ లో అశ్విని కనిపిస్తుంది. ఈ విషయాన్నీ చాలా మంది నోటీస్ చేసి ఉండరు. ఇప్పుడు అశ్విని బిగ్ బాస్ పుణ్యమా అని క్రేజ్ తెచ్చుకోవడంతో ఆమె నటించిన సినిమా సీన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హాట్ హాట్ ఫోటోలు వీడియోలతో కుర్రకారును కవ్విస్తుంది అశ్విని. ఈ వారం నామినేషన్స్ అశ్విని కూడా ఉంది.



# చెత్తగా నటించావ్.. పోయి మానిటర్‌లో చూస్కోపో అని తిట్టడంతో ఏడ్చేశా..



విమర్శలు అందుకోని సెలబ్రిటీలు ఉండరు. ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక సినిమా రూపంలో వారు విమర్శలపాలవుతూనే ఉంటారు. హీరోయిన్ కీర్తి సురేశ్ కూడా అలా తిట్లు తినే ఇక్కడివరకు వచ్చిందట! ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఉప్పు కప్పురంబు. సుహాస్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో జూలై 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ తనను బాధపెట్టిన ఓ సంఘటనను చెప్పుకొచ్చింది.

**ఇప్పటికీ బాగా గుర్తు**

కీర్తి మాట్లాడుతూ.. ప్రియదర్శన్ సర్ డైరెక్ట్ చేసిన మలయాళ చిత్రం(గీతాంజలి)తో కథానాయికగా నా జర్నీ మొదలైంది. అప్పుడు జరిగిన ఓ సంఘటన నాకు చాలా బాగా గుర్తుంది. ఓ సన్నివేశం షూటింగ్ అయ్యాక.. ఎంత చెత్తగా చేశావో తెలుసా? వెళ్లి మానిటర్ చూసుకోపో అని తిట్టాడు. నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నాకు అది మొదటి సినిమా కావడంతో ఏడ్చేశాను. ఆయన అందరినీ అలానే అనేస్తాడు. ఆయన కూతురు, నటి కళ్యాణి ప్రిదయర్శన్‌ను కూడా అలాగే తిట్టేవాడు.

**అంతదాకా తెచ్చుకోను**

కానీ ఉప్పుకప్పురంబు డైరెక్టర్ అని శశి మాత్రం నటీనటులకు చాలా స్వేచ్ఛ ఇస్తాడు. ఈయన ఆవేశంతో తిట్టేవరకు పరిస్థితులు చేయిదాటిపోనివ్వను. అప్పటికే ఆయన చెప్పిన సీన్‌లో బాగా నటిస్తాను. ఇంకో విషయమేంటంటే.. ఈ డైరెక్టర్ మంచి నటుడు కూడా! చాలామంది డైరెక్టర్లు చెప్తారంతే.. కానీ ఈయన ఎలా యాక్ట్ చేయాలని చేసి చూపిస్తాడు అని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది. గీతాంజలి చిత్రంతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన కీర్తి సురేశ్.. తెలుగులో నేను శైలజ, నేను లోకల్, మహానటి, రంగ్‌దే, దసరా, సర్కారువారిపాట వంటి పలు చిత్రాల్లో నటించింది. కల్కి 2898 ఏడీ చిత్రంలో ప్రభాస్ వాడే కారుకు వాయిస్ ఓవర్ ఇచ్చింది.



# ఎస్.జె.సూర్య దర్శకత్వంలో 'కిల్లర్'

దాదాపు పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకుడిగా రీఎంట్రీ ఇవ్వడానికి ఎస్.జె. సూర్య సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందు తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'కిల్లర్'. ఈ చిత్రంలో ఆయన హీరోగానే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా సమకూరుస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గొకులం మూవీస్ ఈ సినిమాతో తమిళ సినీ రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వి.సి.ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు. 'వాలి', 'ఖుషీ', 'న్యూ' వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య ఈ సినిమాకు భారీ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. అంతే కాదు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం శుక్రవారం పూజా కార్యాక్రమాలతో ప్రారంభమైంది. హీరో కార్తీ హాజరై టీమ్‌ని అభినందించారు. 'కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పం మాది. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం' అని నిర్మాతలు తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.